# మిస్టర్ మరీచిక

మధురాంతకం రాజారాం



ఈ కథలో మిస్టర్ మధుసూదనం మాత్రం కనిపిస్తాడు మిస్ మరీచిక కనిపించదు. ఒకవేళ కనిపించినా ఆమె మరీచిక కాదనీ, అక్కడ మరీచిక లేదని భావింపగలరని మనవి. మరీచికంటే ఎండమావి కదుటండీ మరి!

## 1

బస్‌స్టాండులో దిగాను. ఉదయం పది గంటలవేళ సూర్యరశ్మి క్షణక్షణానికీ లోకంపైకి తీవ్రించుకుంటోంది. నీరెండలో యిరవై మైళ్ళ బస్సుప్రయాణం ఒళ్ళు నజ్జుగుజ్జయిపోయినట్టుంది. చల్లచల్లగా ఓ శీతలపానీయంతో అన్నవాహిక చెమ్మగిల్లితే బాగుండును. కళ్ళుమూసుకుని ఏవైపున నడిచినా ఓ 'కాఫ్యాలయం' ఎదురౌతుంది. మొదట ఈ బస్‌స్టాండు బూడిద దుమ్ములోంచి బయటపడితే చాలు. తలవంచుకుని చరచరా నడుస్తున్నాను.

హైరోడ్డునుంచీ ఏటవాలుగా క్రిందికి దిగుతున్న దారిలో అడుగులు సాచివేస్తూ హుటాహుటిగా వస్తున్న యువకుడొకడు తారసిల్లాడు.

తలవంచుకున్నందువల్ల నాకతడి పల్లటి పాదరక్షలుమాత్రం కనిపించాయి. లేదంటే మడత చెరగని నీలిరంగు ఫాంటులో కొంత భాగం కనిపించివుంటుంది. బహుశా ఆ తీవ్ర గమనాన్నిబట్టి నేనతణ్ణి యువకుడనుకున్నానేమో! అతడు నన్ను దాటుకున్నాడు. కొంతదూరం వెళ్ళిపోయాడు.

పదడుగులు ముందుకు సాగినతర్వాత అతడక్కడే ఆగి నన్ను గనుక పిలవకపోయివుంటే, యిప్పుడిక్కడ కథంటూ ఒకటి వుప్పతిల్లడానికి అస్కారమే వుండేదిగాదు.

అతడు పిలిచాడు. నేను వెనుదిరిగి అతడివైపు చూచాను.

“మరేమీ అనుకోకండి సార్! మీ పేరు?” అంటూ చేరువకు వచ్చాడు.

నేను విస్తుపోయాను. అతడు నన్ను తనకు తెలిసిన మరొకమనిషిక్రింద జమకడుతున్నాడేమో ననుకున్నాను. అంతలో ఆ ముఖం నాకేనాడో సుపరిచితమైందన్న జ్ఞాపకం మనసులోని అట్టడుగుపొరల్ని చీల్చుకుని పైకి రావడానికి ప్రయత్నిస్తున్నట్టు నామట్టుకు నాకే ఒక భ్రమ కలిగింది. అది మేఘాలో మెరపులాంటి జ్ఞాపకం. వెలుగువెంబడే నీడ వున్నట్టు ఆ మెరపు వెంటనే మరపు!

ఈ మెరపూ మరపుల ప్రసక్తి అలావుంచి నేను మొదట అతడి ప్రశ్నకు జవాబు చెప్పుకోవలసి వచ్చింది. చెప్పుకున్నాను.

“ఒరేయ్, ఒరేయ్! ఏనా యింతటి దురాగతమా! ఇంత సేపటినుంచి తరకాయించి చూస్తున్నా గుర్తు తెలియనంతగా మారిపోయానా! నువ్వేకాదు నేను రెండు మాసాలనుంచీ చూస్తున్నాను. కనిపించిన



నువ్వు పలానా వాడివిగదా' అని పలకరించవలసి వస్తోంది"

నాకప్పటికి తెలిసింది అతడు మధుసూదనమని! అతడిచేయి పట్టుకుని "హోటల్లో కూచుని మాట్లాడుకుందాంరా" అన్నాను

ఉన్నాడో వూడాడో తెలియకుండా నిండుగా పదేండ్లు కాలగర్భంలో కలిసిపోయిన తర్వాత ఓ రోజు వుదయం వున్నట్టుండి బస్‌స్టాండులో ఎదురైన బాల్యమిత్రుడితో సంభాషణకు వుపక్రమించవలసిన తీరు యిది కామో!

నాలుగైదు అధ్యాయాలు మాత్రం చదివి 'బాగుంది, పూర్తిగా చదవాలి' అనుకున్న పుస్తకం ఒకలినిండా బూజు పులుముకుని పదేళ్ళతర్వాత అటకపైనుంచి క్రింద పడితే, మొట్టమొదట ఆ బూజును దులిపివేయవలసి వుంటుంది బూజును గులుపుతుండగా పుస్తకంలోని కథ మదిలో మెదులుతుంది ఐతే ఇక్కడ బూజు పట్టింది మధుసూదనానికి కాదు. వాడికేం! వాడు నిక్షేపంగా వున్నాడు పళపళలాడుతున్న దుస్తులతో, ఎలా పడివుండమంటే అలా పడివుండానికి అలవాటుపడిన క్రాపింగుతో, సౌకుమార్యం ఉట్టిపడుతున్న ముఖభంగిమతో, తాంబూలరంగరంజితాలై లిప్‌స్టిక్ పూసుకున్నట్టున్న పెదవులతో వాడు ప్రత్యక్షమయ్యాడు ఒకవైపున వాడు ప్రత్యక్షమైన సంభ్రమంతో వుక్కిరిబిక్కిరైపోతూ, మరొకవైపున పదేళ్ళపాటుగా నా జీవితంలో జరిగిన సంఘటనల క్రింద, సంఘర్షణల అడుగున మాటువడిపోయిన బాల్యస్మృతుల్ని పైకితోడి, వాటిపైన పేరుకున్న బూజును గూడా నేను గులుపుకోవలసి వచ్చింది

హోటల్లో జనం వసియాడనిచోట ఏకాంతంగా కూచుని నేనేం ఉద్యోగం చేస్తున్నదీ, ఎంత సంపాగిస్తున్నది, ఎప్పుడు పెళ్ళయిందీ, సంతాన సౌభాగ్యమేపాటిదీ మున్నగు వివరాలు అడిగి తెలుసుకున్న తర్వాత మధుసూదనం తన కథ చెప్పుకుపోసాగాడు వాడికింకా పెళ్ళి కాలేదు అది వాడికి సంతోషకారణమే! పెళ్ళయివుంటే వీడు జీవితాన్ని నాలుగు చెరగుల నుంచీ మూగివుండడానికి వీలుపడేదిగాదట నిలకడగా ఒకచోటపడివుండడం తనమనస్తత్వానికి సరిపడని సంగతి కావడంచేత దాదాపు ఒక డజనుఉద్యోగాలను చవిచూచాడు కొన్ని వుద్యోగాలు వీడే మానేశాడు మరికొన్నింటిలో పైవాళ్ళే వీడిచేత మానిపించేశారు ప్రస్తుతం ఓ గడియారాల కంపెనీకి ఏజంటు "ద్రవ్య మారకం యిక్కట్లవల్ల విదేశీదిగుమతులు నిలిచిపోవడంతో తాత్కాలికంగా వ్యాపారం స్తంభించిపోయింది ఎలాగూ తీరిక దొరికిందిగదా అని పాత నేస్తాలను పరామర్శించి పోవచ్చునని యిక్కడ మకాం పెట్టాను రెండు నెలలయింది," అన్నాడు

"మంచిపని చేశావు" అన్నాను

"వచ్చినప్పటినుంచీ కళ్ళకు కలికం వేసుకుని గాలిస్తున్నాను మన మిత్రుల్లో కొంతమంది మాత్రం కనిపించారు వాకబుచేయగా నువ్వు మీ వూళ్లో వున్నట్లు తెలిసింది వద్దామనుకుంటున్నాను ఇంతలో నువ్వే కలిశావు ఎదురైతే నేం! నువ్వు కదలడానికి వీల్లేదు కనీసం రెండు రోజులు నాకు అతిధిగా ఉండిపోవాలి"—అన్నాడు మధుసూదనం

"అభ్యంతరం ఏమీ లేదు గానీ ఒక చిన్న సవరణ. నేను చాలా తొందర పనిమీద వచ్చాను. పని చూచుకుని సాయంత్రమే వెళ్ళిపోవాలి రాబోయే శుక్రవారం మా వూళ్లో సేవాసమితి వార్షికోత్సవం ఏర్పాటు చేస్తున్నాము. నువ్వు బుధవారమే వచ్చెయ్యాలి. ఇద్దరమూ నాలుగు రోజులపాటు కలిసి వుండొచ్చు హమేషా పట్టణాల పైన తిరిగేవాడివి. నీకు పల్లెటూళ్ళ జీవితాన్ని రుచి చూపిస్తాను" అన్నాను

"ఉత్సవంలో నాటకాలుంటాయిగదా! ఉంటే నేను సిద్ధం"

"నాటకాలకేం కొదవ? పప్పు లేని పెండిండ్లు ఉంటాయి గనుకనా! కాని నువ్విప్పుడో సహాయం చేయాలి."

"పరోపకారార్ధ మిదం శరీరం గదా! అంగులోనూ మిత్రుడివి. ఏం సహాయం కావాలో చెప్పు" అన్నాడు మధుసూదనం

అప్పుడు నేను మధుసూదనంతో శోభాదేవిని గురించి ప్రస్తావించాను. వార్షికోత్సవానికి ఆమెను తీసుకెళ్ళవలసిన అవసరాన్ని వివరించాను చిట్టచివర "మృగాక్షులయందు ప్రగల్భభావముండాలికదా మధూ! నా సంగతి నీకు తెలిసిందే! తీరా ఆమె ఎదుటకు వెళ్ళిన తర్వాత ఒకటి మాట్లాడదలచుకుని మరొకటి మాట్లాడుతానేమో అని భయంగా వుంది పైగా ఆమెకు చిరాకెక్కువనీ, కోపం ముక్కుపైన్నే వుంటుందనీ ప్రతీతి మన మిద్దరంగా వెళ్ళి ఆమెను ఆహ్వానించాలి నాకు బదులుగా నా మాటలన్నీ నువ్వే మాట్లాడేయాలి" అన్నాను

"ఓస్, యింతేనా! ఇంకా యిదేదో గొప్ప సహాయం కాబోలనుకున్నాను. నీకెందుకూ, ఆ శోభాదేవిగారిని నీ ఆహ్వానానికొప్పించేభారం నాది. కానీ యిప్పుడు

# ★ మిస్ మరీచిక ★

మనం మొదట భోజనం కానివ్వాలి నాకాకలిగా వుంది. తెల్లవారెప్పుడో ఆదరాబాదరాగా లేచి తినీతినకా రెండు మైళ్ళు నడిచి రోడ్డులో బస్సెక్కి వుంటావు గనుక నీకూ ఆకలిగానే వుంటుంది ఇదిగో అబ్బాయ్, టూమీల్స్" అంటూ సర్వరును కేక వేశాడు మధుసూదనం.

భోజనమైన తర్వాత మధుసూదనం నన్ను వాడి గదికి తీసుకెళ్ళాడు ఉద్యోగుల్లోనూ, కాలేజీ విద్యార్థుల్లోనూ బ్రహ్మచారులై ఒంటరిగా బ్రతుకు వెళ్ళదీస్తున్నవారి సౌఖ్యార్థం గదులు గదులుగా విభజించి కట్టిన ఓ పెద్ద కట్టడంలోని రెండో అంతస్తులో, ఓ మారుమూలగదిలో వాడిమకాము నాకోసం తన పరుపును పరచి మధుసూదనం వాలుకుర్చీలో కూచున్నాడు కూర్చున్న మరుక్షణంనుంచీ గది తలుపు తాళం తీస్తుండగా ఆగిపోయిన తన సీరియల్ కథను మళ్ళీ ప్రారంభించాడు

కానీ గదిలో సేదదీరిన తర్వాత వాడి మాటలేవీ నాకు వినిపించడంలేదు ఒకవేళ వినిపించినా అవి నాకర్థం గావడంలేదు గోడపైన రకరకాల కాలెండర్లకు మధ్య వ్రేలాడుతున్న ఫోటో పైకి వెళ్ళిన నా చూపులు, పాశాలుగామారి మనసునుకూడా దానిపైకే లాగేశాయి ఆ ఫోటోలో వున్న యువతిని ఓ సినిమాతారగా భావించడానికి అవకాశమున్నమాట నిజమే కానీ నాకు తెలిసినంతవరకూ తెలుగు, తమిళ, హిందీ చిత్రాల్లో అలాంటి తారను చూచినట్టు జ్ఞాపకంలేదు ఐతే ఈమె ఎవరైవుంటుంది? ఎవరోగానీ యిదివర కెప్పుడో ఈమెను చూచినట్టేవుంది చేయి తిరిగిన చిత్రకారుడు చిత్రంలా తీర్చి దిద్దినట్టున్న మనోహర శిల్పంలా అంత పొంకంగా కుదిరిన అంగసౌష్టవం మన కెక్కడోగానీ కన్పించదు ఎన్నడోగానీ కనిపించదు

"ఆ పరిస్థితిలో నువ్వయితే ఏంచేసి వుండేవాడివి?"

నేను వులికిపడ్డాను ఇందాకా మధుసూదనం చెప్పిందేమిటో నా కవగతం కాలేదు

"నేనా! ఆ పరిస్థితిలో నా? ఏ పరిస్థితిలో?" అన్నాను పరధ్యానంనుంచి తేరుకుంటూ

"ఐతే నీ మనసు ఇక్కడ లేదన్నమాట!"

"లేదురా బాబూ లేదు! గదిలో ఇలాంటి సౌందర్యరాశిని ప్రతిష్ఠించుకోమని నీ కెవరు చెప్పారు? ఈ ఫోటోను చూస్తూ, చూస్తూ రామాయణంలో పిడకలవేటలాంటి నీ గోడు గూడా వినాలంటే ఎలా సాధ్యమౌతుంది?"

మధుసూదనం దిగ్గున లేచాడు "నిజంగానా రాజా! అంత బాగుందా ఈ ఫోటో?" అంటూ నాకేసి ఆశ్చర్యంగా చూచాడు.

"బాగుంది మధూ! చాలా బాగుంది కానీ నీ ధోరణిమాత్రం నాకు నచ్చడంలేదు నువ్వు నీ జీవితంలోని రసవద్ఘట్టాలను గోప్యంగా వుంచుకుని, చెత్త అనుభవాలను ఏకరువు పెడుతున్నావు" అన్నాను

"నిజమేరా రాజా! అదంతా ఓ విషాద గాథ" అన్నాడు మధుసూదనం వేడిగా నిట్టూరుస్తూ.

"ఐతేమాత్రం! ఒక విషాదగాథను కథాసాహిత్యానికి దక్కనీయకుండా ఎదలో దాచుకుని నువ్వు బావుకోబోయే దేముంది చెప్పు" అన్నాను.

"ఐతే చెప్పమంటావా" అన్నాడు మధుసూదనం.


"చెప్పు చెప్పు ఈ విషాద గాథను భరించలేనేమోనన్న సందేహం నీకనవసరం నేను 'దేవదాసు' సినిమాను అయిదుసార్లు చూచాను"

"ఒక షరతుపైన చెబుతున్నాను రాజా! వివరంగా చెప్పమని నన్ను నిర్బంధించకూడదు ఊరిపేరు అడగొద్దు. అడిగినా నేను చెప్పను ఆవిడపేరు మరీచిక. బెంగాలీ వాళ్ళనుకు నేవు కాదు, అచ్చంగా మన ఆంధ్రా అమ్మాయి జీవితపథంలో ఆకస్మికంగా నాకెదురైంది చూపులు, మాటలు, మనసులు కలవడానికే 'ప్రేమ' అన్న పేరైతే మేమిద్దరమూ ఆ ప్రేమతాలూకు ప్రభావానికి లోనయ్యామన్నమాటే! కానీ విధి ప్రతికూలించింది మేము విడిపోయాము నేనిక్కడ! ఆమె ఎక్కడో నాకు తెలియదు. గడచిన గాథలు జ్ఞప్తికి రాగా, మనసంతా వేదనతో దహించుకపోగా, బ్రతుకే భారంగా, ఒకే నిరాశగా యిలా రోజులు గడుపుతున్నాను"

నేను మీటంది మధుసూదనం హృదయవీణలోని విషాద తంత్రి నేమో, వాడి ముఖబింబం విచారంతో విన్ననైపోయింది కంఠం గద్గదికమై పోయింది కళ్ళు కన్నీటి కొలనులై పోయాయి

"పోనీలే మధూ! అదేం చిత్రమోగానీ, ప్రేమికులకు సంబంధించిన ఏ విషాదగాథయినా యిలాగే వుంటుంది అందుకిప్పుడు మనం ప్రత్యేకంగా చింతించి లాభమేముంది చెప్పు. ఈ సారి బుద్ధిగా ప్రేమించకముందే ఓ అమ్మాయిని పెళ్ళాడి, ఆ తర్వాత తీరిగ్గా ప్రేమించడానికి ప్రయత్నించు ఈ పద్ధతిలో ఆశాభంగానికి

## వివాహము



చి॥సౌ॥ సరోజ శ్రీ వి. ఆర్. సుబ్రహ్మణ్యం రాజాసన్స్ ప్రొప్రయిటరు బెంగుళూరు గారి కుమార్తె, శ్రీ ఎం. వి. గణపతి (సివిల్ అసిస్టెంట్ సర్జన్) కొడైకెనాల్. తే 23-8-69 దీన బెంగుళూరులో వీరి వివాహం జరిగినది,


గాంధీ జయంతికి విడుదల!
అంతా చదువతగ్గ క్రొత్త నవల
యమలోకంలో గాంధీజీ
రచన: వ్రాడేవు గవరాజు
వెలరూపాయి ఏజంట్లు 25% కమిషన్
సొమ్ము పూర్తిసొమ్ము ముందే పంపాలి
6 కాపీలపై ఆర్డరుకు పోస్టేజి మాది
యోచనా పబ్లికేషన్స్
సమాచారం దినపత్రిక కార్యాలయం,
రాజమండ్రి.



RATNAM S'N OIL
సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు 1 సీసా రూ 11-4-0
ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.
డాక్టర్. రత్నం సన్స్,
ములక పేట బిల్డింగ్స్, అజంపురా మార్కెట్ వద్ద — హైద్రాబాదు 2



పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం

ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు-17

తావుండగు" అని సలహాతో ఓదార్పును రంగరించి మావాడికి హితబోధ చేశాను

## 2

మధుసూదనం కాస్త దూరదృష్టివున్న మనిషి. నేను పడుకుని నిద్రపోతుండగానే క్రిందికి దిగివెళ్ళి చేరువలో నేవున్న మండీలోనుంచీ అతడు ఫోనుమీదుగా శోభాదేవి గారితో మాట్లాడివచ్చాడు ఆమె సాయంత్రం మమ్మల్ని కలుసుకోవడానికి అంగీకరించిందన్న శుభ వర్తమానాన్ని నిద్రలేవగానే నాకు నివేదించాడు టంచనుగా అయిదు కొట్టేసరికి మేము శోభాదేవిగారి సముఖాన హాజరయ్యాము. నిజానికి అసంఖ్యాకమైన కార్యకలాపాలమధ్య శోభాదేవిగారి పని బిజీగా నేకాదు, గజిబిజిగా గూడా వుంది ఆమెను సమావేశాలకు ఆహ్వానించడంకోసం అప్పుడాగదిలో పోటీ పడుతున్న యిద్దరిలో ఒకరు స్థానికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరొకరు హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు ఒకరిపైన మరొకరు కుట్రపన్నినట్టుగా, ఆయిద్దరు పెద్ద మనుషులూ పన్నెండో తేదీ సాయంకాలం ఆరుగంటలకు సరిగ్గా కార్యక్రమాన్ని నిర్ణయించుకుని మీరు రాకతప్పదంటే తప్పదంటూ శోభాదేవికి చెరొకవైపు భీష్మించుకుని కూర్చున్నారు

ఇలాటి చిక్కు అప్పుడప్పుడూ పెద్ద ఆఫీసర్లనీ, ప్రముఖుల్నీ ఎదుర్కోవడం కద్దు. అప్పట్లో వాళ్ళు ఆలోచనకు దగ అత్యే శ్రమ పెట్టుకోకుండా యిందుకొక పరిష్కార మార్గం సూచించడం కూడా కద్దు ఒకే ముహూర్తంలో రెండు శుభకార్యాలు జరిగి, రెండింటికీ తప్పకుండా హాజరు కావలసి వచ్చినప్పుడు గృహమేధి ఒకచోటుకు, గృహిణి ఒకచోటుకు వెళ్ళి వలితిని కప్పిపుచ్చడం అనూచానంగా వస్తున్న సాంప్రదాయం దురదృష్టవశాత్తు శోభాదేవిగారికా వెసులుబాటు కూడా లేకపోయింది ఆమెభర్త ఆర్మీలో ఎక్కడో ఉన్నతోద్యోగంలో వున్నాడు.


నా మట్టుకు నాకు ఈ సందిగ్ధావస్థలో ఆ ప్రధానోపాధ్యాయుడికీ, ఈ ప్రేమీ మండలి అధ్యక్షులకూ మధ్య ప్రాణాలకు ముప్పు తలపెట్టగలదన్న ఖచ్చితమైన షరతు మీద ఓ చిన్నసైజు ద్వంద్వయుద్ధాన్ని ఏర్పరచడం వినా మార్గాంతరం లేదనిపించింది

కానీ యింతలో వీడికెవరో పిలిచి పెత్తన మిచ్చినట్టు మధుసూదనం స్వయంగా రాజీ ప్రయత్నాలకు పూనుకున్నాడు వాడు హెడ్మాస్టరువైపు చూస్తూ అన్నాడుగదా— "కానండీ మేష్టరుగారూ! ఎలాగూ మీవి వార్షికోత్సవాలని చెబుతున్నారు ఇక ప్రేమీమండలిలో జరుగబోతున్నదా శాంతికోత్సవం అది ఎంత నిదానంగా జరిగినా ఎనిమిది గంటలలోగా పూర్తవుతుంది అప్పటికి మీ నాటకంలో అయిదారుసీనులు జరిగివుంటాయి మిగిలిన కథను రంగంపైన చూడాలని సభాసదులు కుతూహలంతో వుంటారు నన్నడిగితే కుర్రాళ్లుదండిగా సమీకూడే సభల్లో ఉపన్యాస కార్యక్రమాలకు అదే సరైనఅదను తరవాత మీయిష్టం"

మా వాడి ప్రతిపాదనను ప్రేమీమండలి అధ్యక్షుడు బొంగురు గొంతుకతో బలపరిచాడు "మా బాగా చెప్పేశారండీ! నాటకానికి ముందే మీటింగని చెబితే 'అః వెళ్లాం లేవోయ్, యిప్పుడు మించిపోయిందేముంది' అని హాయిగా భోజనంచేసుకుని తీరిగ్గా వేంచేస్తారు అలాకాదని నాటకానంతరమే ఏర్పాటు చేశామనుకోండ, ఆ మీటింగెలా తయారవుతుందో మనకు తెలుసు ఏవిధంగా చూచినా ఈసూచన అంగీకారయోగ్యంగా కనబడుతోంది"

నేనాశ్చర్యంగా మధుసూదనం వైపు చూచాను ఆక్షణాన వాడు నాకు మిల్లు గుడ్డలకు కరవొచ్చిపడిన రోజుల్లో పెద్ద ఎత్తున బట్టల దుకాణాన్ని నడిపిన వర్తక ప్రముఖుడిలా గోచరించాడు అప్పుడు మేలు రకం షర్టింగుగుడ్డ కావాలనుకుంటే దానితోబాటుగా ఎందుకూ పనికిరాని నాసిరకం గుడ్డనుగూడా విధిగా కొనుక్కోవలసి వచ్చేది!

ఎలాగైతేనేం, మావాడివల్ల ధర్మసందేహం నివారింపబడి హెడ్మాస్టరుగారికీ హిందీప్రేమీ అధ్యక్షులుగారికీ రాజీ కుదిరింది వాళ్ళు తమ కార్యక్రమాలను కాస్తాముందుకూ వెనక్కూ జరుపుకోడానికి ఒప్పుకుని, ఆ ఒప్పందలమీద శోభాదేవిగారి ఆమోదముద్ర వేయించుకుని సంతృప్తిగా వెళ్ళిపోయారు



చిత్రం: కె. రామకృష్ణరావు, బందరు.

వాళ్ళలా నిష్క్రమించగానే "యిక మీగొడవేమిటో కానివ్వండి" అన్నట్టుగా శోభాదేవి మావాడివైపు చూసింది

"నన్నుగురించి చెప్పుకోవలసిందంతా ఫోనుమీదనే చెప్పుకున్నానుగదండీ!" అని మధుసూదనం నన్నామెకు పరిచయం చేయడానికి ఉపక్రమించాడు "ఇతని పేరు రాజశేఖరం స్వగ్రామం తిప్పసముద్రం. అక్కడ యువకులు కొందరుకలిసి సేవాసమితిఅన్న పేరుతో ఓ సంస్థను స్థాపించారు పేరులోనే ఆశయం అంతర్గర్భితమైవుంది గనుక యిక మీకు వివరాలు ఏకరువు పెట్టడం అనవసరం. ఆసమితికి పై శుక్రవారం వార్షికోత్సవం తలపెట్టుకున్న విషయంమాత్రం ప్రస్తుతాంశం. సదరు వార్షికోత్సవానికి విచ్చేసి కార్యకలాపాలను మీ చేతిమీదుగా జయప్రదం చేయాలని మా వినయపూర్వకమైన మనవి!"

స్లేటుపలకలాగా పేపరుకాగితంలాగా ఈ వినయపూర్వకమైన మనవేమిటో నాకర్థంగాలేదు స్లేటులోనే పలక, పేపరులోనే కాగితం వున్నట్టుగా మనవి అన్న తర్వాత అందులో ఆటోమాటిక్ గా వినయం అంతర్లీనమై వుండనే వుంటుందిగదా! ఏమిటో మరి, ఈ వినయపూర్వకమైన మనవి సంగతి ఎలావున్నా నాకొకందుకుమాత్రం సంతృప్తి కలిగింది మావాడికి లేని భాషాజ్ఞానం కన్నా వున్న లౌకికజ్ఞానం ఎక్కువ. ఈ లౌకికజ్ఞానంతో వీడు వూళ్ళుతిరిగి ఎవడికి పడితే వాడికి గడియారాలు అంటగట్టడమేగాదు శోభాదేవిగారిలాంటి వాళ్ళనికూడా ఆహ్వానాలకు ఒప్పించగలడు!

మావాడి మాటలధోరణి శోభాదేవిగారి పైన బాగానే పనిచేసినట్టుంది. ఆమె ప్రసన్నవదనంతో "కానీ మీరదేదో తిప్పసముద్రమంటున్నారు. ఇంతవరకూ ఆ

# ★ మిస్ మరీచిక ★

విన్నట్టు జ్ఞాపకం లేదు ఎంతదూరముంటుంది? ఏవైపుగా వెళ్ళాలి?" అని ప్రశ్నించింది

"ఎంతో దూరమెక్కడిదండీ! కదిరి బస్సులో కూచుంటే ఒకంట గంటన్నర ప్రయాణం ఇక తిప్పసముద్రం సంగతంటారా, 'అది మీరన్నట్టు పల్లెటూరే! కాదంటే పోనీ పేటనొంపనుకోండి! కానీ, ఆ మాటకొస్తే భారతదేశమే పల్లెటూళ్ళ దేశం గదండీ! పైగా ఒక చిన్న రహస్యమేమిటంటే, ఏవుద్యమాన్ని స్టార్టు చేయడానికైనా పల్లెటూళ్ళే మేలు గదండీ! ఉదాహరణకు, పట్నంలో ఒక గొప్ప నాయకుడే ఉపన్యసిస్తున్నాడనుకోండి వచ్చేవాళ్ళు వస్తుంటే, వెళ్ళే వాళ్ళు వెళ్తుంటే సభాస్థలమంతా ఓ రైల్వేప్లాటుఫారంలా కనిపిస్తుంది పల్లెటూళ్ళో అలా జరగదు, ఆరెస్పాన్సే వేరు ఊళ్ళోకి వచ్చిన వాడు బుడబుక్కలవాడే గానివ్వండి, వాడి వెంట ఓ గుంపుమంది హాజరు పలుకుతారు స్వయంగా చూడబోతున్నారు గదా, మీకే తెలుస్తుంది"

"కానీ నా అభిప్రాయమేమిటంటే మధుసూదనంగారూ" సులోచనాలు సరిచేసుకుంటూ అంది శోభాదేవి "ఇది మహిళా మండలి గాకపోయె! సేవాసమితి అని చెబుతూనే వుంటిరాయె! దీనికి నా కంటే అర్హత గలిగినవారు మీకు దొరక్కపోయారా?"

ఈ యత్తుప్రశ్నతో కిడిక్కి మా వాడు తబ్బిబ్బు పడక తప్పదేమో ననుకున్నాను కాని అలాంటిదేమీ జరుగలేదు మధుసూదనం తన కళ్ళని చేటలంత ఆకర్ణాంత విశాలాలు చేసుకుని "మాచావా రాజా! సరిగ్గా నాకు కలిగిన సందేహమే శోభాదేవి గారికి కూడా కలిగింది" అంటూ శోభాదేవి గారికి అభిముఖుడై "నేనూ మా రాజశేఖరాన్ని అదే మాట అడిగానండీ! అందుకు వీడేమన్నాడూ—ఒరేయ్ మధూ! అసలు సేవాశీల మన్నది ఆడవాళ్ళసొత్తు వాళ్ళ సహాయ సహకారాలు, ప్రోత్సాహ ప్రోద్బలాలు, లేందే సేవా సమితులేం రాణిస్తాయి? వాస్తవం యిలా వుండగా యిక పల్లెటూళ్ళల్లో ఆడవాళ్ళ వ్యవహారమంతా అదో రకంగా వుంది ఫార్ ఎగ్జాంపిల్, నా భార్యే వుందనుకో, ఆవిడ యింట్లో తోసిన చెత్తనంతా ప్రక్క యింట కుమ్మరింలో పారబోస్తుంది ప్రక్కింటావిడ మాత్రం తక్కువ తిన్నదేమిటి? ఆమె ఆ చెత్తకు మరింత చెత్త గలిపి దాన్ని పెరటిగోడపైన్నుంచి మా దొడిలోకి గిరవాటెడుతుంది. అంచేత పల్లెటూరి పడతులకు వారి ప్రోత్సాహం ప్రబోధకరంగా వుండాలన్న ఉద్దేశంతో శోభాదేవి గారిని ఆహ్వానింపదలచుకున్నాం – అన్నాడు ఈ సంజాయిషీ విన్న తర్వాత నాకూ మీరు మాట్లాడ్డానికి మనస్కరించింది గాదు"

కుర్చీలో చేరగిలబడి ఒకటి రెండు నిమిషాలపాటు అర్ధనిమీలిత నేత్రాలతో పైకప్పు వంక చూస్తూవుండిపోయి ఆ తరువాత హఠాత్తుగా ప్రశ్నించింది శోభాదేవి

"ఐతే బస్సులోనే రావలసి వుంటుందన్న మాట?"

"మరి తిప్పసముద్రానికి రైలు మార్గం లేదుగదండీ!" అన్నాడు మధుసూదనం

"బస్సు వూళ్ళోనే ఆగుతుందనుకుంటాను"

"అబ్బే, లేదండీ! వచ్చిన చిక్కే అది ఊరికి రోడ్డుకూ రెండు మైళ్ళుంటుంది"

"రెండు మైళ్ళెక్కడిది మధూ! ఒకటిన్నర మైలుకంటె ఎక్కువుండదు" అంటూ యిక్కడ నేను స్వయంగా కలుగజేసుకున్నాను

"మీరూరుకోండి" తీక్షణ వీక్షణాలతో నన్ను వారించింది శోభాదేవి "మీ పల్లెటూరి రస్తాల సంగతి నాకు బాగా తెలుసు ఎంతో దూరమూ, నాలుగు బారలు! అదిగో ఆకొండ కవతల" అంటారు రెండు జాములు నడవండి, మీరు గమ్యాన్ని మాత్రం చేరుకోలేరు. బహుశా అవి కబంధుడిచేతి బారలై వుంటాయి"

ఎరుగక పోయి ఈమెతో ఎందుకు మాట్లాడామురా బాబూ అనిపించింది

"ఐతే సరేలెండి" అంటున్నాడు మధుసూదనం "బస్సు దిగగానే మీ కోసం బండి కాచుకుని వుంటుంది"

"అప్పటికీ నయం! పల్లకీ అన్నారు గారు! ఏం బండి? ఎద్దుల బండే గదూ?"

మధుసూదనం నావైపు తిరిగి "మీ వూళ్ళో జట్కాబండి దొరుకుతుందా రాజా?" అన్నాడు.

"జట్కా దొరకదు అంతకంటే బాగుండే సవారీ బండి దొరకుతుంది" లోలోపల బెదరిపోతున్నా పైకి మాత్రం బింకంగానే అన్నాను

శోభాదేవి మళ్ళీ కాసేపు ఆలోచించి "ఇక్కడ బస్సెన్ని గంటలకు బయలుదేరుతుంది?" అంటూ నెక్స్టుపాయింటులోకి వచ్చింది

బస్సుల రాకపోకల సంగతి మధుసూదనానికి తెలియదు గనుక మళ్ళీ నేనే జవాబు చెప్పాల్సివచ్చింది

"మధ్యాహ్నం రెండు గంటలకో బస్సు బయల్దేరుతుంది. దాన్లో కూచుంటే మీరు మూడున్నరకల్లా తిప్పసముద్రం చేరుకోవచ్చు" అన్నాను

"భలేవారేనండీ! ఐతే మండుటెండనీ, వడగాడ్పులనీ నాపాలే చేయాలనుకుంటున్నారన్నమాట! ఏం, కాస్తా పొద్దుటపూట బయల్దేరే బస్సులు లేనే లేవా?"

"ఐతే మొదటి బస్సుకే రావడం మంచిదండీ! అది ఉదయం అయిదుకల్లా యిక్కడ బయల్దేరుతుంది"

"దాన్నందుకోవాలంటే నేను తెల్లవారు జామున మూడు గంటలకే మేలుకోవలసి వుంటుంది"

"పోనీ పదిగంటల బస్సులో ప్రయత్నిస్తారటండీ?"

"ఇక్కడ ఎనిమిదీ, లేక తొమ్మిది ఆ ప్రాంతంలో బయల్దేరే బస్సులు లేనే లేవా?"

దీనికేం బదులు చెప్పాలో తోచక నేను దీనంగా మధుసూదనం వైపు చూశాను

వాడు తన కర్తవ్యమిప్పుడే తీరిపోయినట్టు, చేతికి దొరికిన పుస్తకంలో పేజీలు త్రిప్పుతున్నాడు.

"పోనివ్వండి. నేను పది గంటల బస్సుకు రావడానికి ప్రయత్నిస్తాను లేదంటే మొదటి బస్సుకే వచ్చేస్తాను మీరెవరైనా రోడ్డుదగ్గర వుండాలి మరో ముఖ్యవిషయం– ఆ వూళ్ళో పిన్నా, పెద్దా, ఆడా మగా అందరూ వరుసగా ఎగబడి నన్ను వింతగా, వినోదంగా చూడ్డానికొచ్చారంటే నేను వూరుకునేదాన్ని గాను సభ్యత సంస్కారం, క్రమశిక్షణ వీటిపట్ల నాకు పట్టింపు లెక్కువ చెప్పవలసింది మొగమాటం లేకుండా చెప్పేయడం మంచిదిగదండీ మధుసూదనం గారూ"

"కదండీ మరి!" మధుసూదనం టక్కుమని ఆమె మాటకు తాళం వేసి "ఇక మేము వెళ్ళొస్తామండీ" అంటూ పైకి లేచాడు

బంగాళాలోనుంచి బయటపడిన తర్వాత 'ఇదేమిట్రా మధూ! శోభాదేవిగారితో మాట్లాడ్డానికే నాకు భయం వేస్తోంది మాట పడకుండా ఈమెను మళ్ళీ సాగనంపేదాకా

---

ప్రియుడు 'నీ నరసకు చేరగానే నేను స్వర్గంలో కెగసిపోతాను'

ప్రేయసి 'సరే అక్కడ కాస్సేపు ఉండు మా నాన్న వస్తున్నాడు.'

---

నా గుండె గడగడలాడుతూనే వుంటుంది" అన్నాను

"నీకు కు రేం భయం లేదులే రాజా! నేనున్నానుగా" అంటూ అభయమిచ్చాడు మధుసూదనం

## 3

మాట ప్రకారం మధుసూదనం బుధవారం సాయంత్రానికల్లా మా వూరికి వచ్చేశాడు. గురువారం మంతా బాతాఖానీతో గడచిపోయింది. శుక్రవారం తెల్లవారేసరికి సమితి సభ్యులందరూ వాళ్ళ వాళ్ళ కార్యకలాపాల్లో నిమగ్నులయ్యారు. నాటకానికి, వారి కథలనీ హమేషా పొగరుబోతుల్లా పైన తిరిగే హార్మోనిస్టు అంజయ్యను ఫైనల్ రిహార్సల్స్‌కు హాజరు పరచవలసిన భారం నాకప్పగించబడింది. మధుసూదనాన్ని రంగాలంకరణపైన అజమాయిషీకి నియోగించి అంజయ్యతో రంగంపేటకు వెళ్ళి తిరిగొచ్చేసరికి పదిబారలు ప్రొద్దెక్కింది.

"ఏమిట్రా భాయీ! శోభాదేవిగారి సంగతి మరచేపోయావా?" హెచ్చరించాడు మధుసూదనం.

"లేదు మధూ! అందుకోసమే సుడిగాలిలా యిలా పరుగెత్తుకొచ్చాను" అని అతణ్ణి వెంటబెట్టుకుని ఆదరా బాదరా రోడ్డుదగ్గరికి బయల్దేరాను.

మార్గమధ్యంలో "గంట ఎంతయింది?" అన్నాడు మధుసూదనం.

గడియారం చూచుకున్నాను. పదిన్నర కావస్తోంది. నా గుండె గుభేలుమంది.

"ఒరేయ్ మధూ! ఈపాటికి బస్సు వచ్చి అందులోనుంచీ శోభాదేవి దిగి దగ్గర్లో మనం కనపడకపోయేసరికి అగ్గిమీద గుగ్గిలంలా మండిపడిపోతున్నదేమో!" ఎండదెబ్బవల్ల కలిగిన ఆందోళనతో జ్వరం తగిలినవాడికి మల్లే ఈ వాక్యం ఆదినుంచీ తుదిదాకా కంపించిపోయింది.


మధుసూదనం పకపకా నవ్వి "అది కాదురా రాజా! ఆమె పట్టణంలో బస్సెక్కితే యిక్కడికి రావటానికి ఒక్క గంటైనా కావలసింది! వచ్చిన తర్వాత మండిపడినా ఉద్దండం చేసినా అంగుళాల్లెక్కన నష్ట మధ్యేగమి లేక... అంతెందుకూ? ఈ నీరెండలో ఆమెను రోడ్డుదగ్గరనుంచీ మీ వూరిదాకా నడిపిస్తానో లేదో చూడువుగానీ వుండు!" అన్నాడు.

నేను వులిక్కిపడ్డాను. అంతవరకూ నాకు బండినిగురించి జ్ఞాపకమే లేదు!

"ఇదిగో మధూ! నువ్వు కాసేపు యిక్కడే వుండు. నేను వూళ్ళోకివెళ్ళి ఏ బండో తీసుకొస్తాను" అన్నాను.

మధుసూదనం పుంతబాట కడ్డంగా గ్రీకు వీరుడిలా ఠీవిగా నిలబడి, గలివరు బ్రాడ్డింగు

(51 వ పేజీ చూడండి)



చి॥ కు॥ సౌ॥ అన్నపూర్ణ. చి॥ కుంకు బలరామ్ (Madico) B.
గార్ల వివాహము చిలకలూర్‌లో 9-8-59 వ తేదిన వైభవంగా జరిగినది.


# జమ్మి వారి "లివర్ క్యూర్"

పసిబిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

క్రమమైన నెలవారీ కార్యక్రమం

పసిపాపల లివర్ & స్ప్లీన్ వ్యాధుల విషయంలో మా ఖాతాదార్ల సుఖ, సౌఖ్యముల నిమిత్తము మా డాక్టరుగారు యీ క్రింది ప్రదేశములలో ప్రతినెల నిర్ణీతమైన తేదీలలోను గంటలలోను తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.

| స్థలము | తేదీ | వేళ | అడ్రెసు |
|---|---|---|---|
| ఖరగ్‌పూరు | 4 | | మెసర్సు యునైటెడ్ మెడికల్ స్టోర్సు, |
| | | ఉ॥ 9-11 | కెమిస్ట్సు & డ్రగ్గిస్ట్స్ |
| | | సా॥ 3 5 | ఎస్ టి ఇ 155 రైల్వే మార్కెటు |
| నెల్లూరు | 6 | ఉ॥ 9-11 | అజంతా హోటల్ ట్రంకురోడ్ |
| సికిందరాబాద్ | 8 | ఉ॥ 9 12 | తాజ్ మహాల్ హోటల్ సరోజనీదేవిరోడ్ |
| హైదరాబాద్ | 9 | ఉ॥ 9 12 | న్యూతాజ్ మహాల్ హోటల్, (లాడ్జింగ్ సెక్షన్ ఓల్డ్ ఇండియా కాఫీ హౌస్, రెసిడెన్సీరోడ్, |
| తెనాలి | 12 | ఉ॥ 9 11 | కన్యకాపరమేశ్వరి సత్రం |
| ఏలూరు | 14 | ఉ॥ 9 11 | మెసర్సు మెడికల్ స్టోర్సు కొత్తపేట |
| [illegible]డ్‌వూర్ | 15 | ఉ॥ 9 11 సా॥ 4-6 | సిటీ కెమిస్ట్సు, పాక్ చి |
| మచిలీపట్నం | 16 | ఉ॥ 9 11 | మెసర్సు ఆనంద ఫార్మసీ, కెమిస్ట్సు, మెయిన్‌రోడ్ |
| రాజమండ్రి | 19 | ఉ॥ 9-11 | మెసర్సు ఈశ్వరదాస్ & కంపెని, జాండు కంపెనీ ఏజెంట్లు, 8/101 ఇన్నీస్‌పేట, |
| భీమవరం | 20 | ఉ॥ 9 11 | మెసర్సు ప్రసాద్ సన్సు&కం, కెమిస్ట్సు, |

## జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

బ్రాంచీలు 17/283-వాండీవీధి గాంధీనగర్, బకింగ్‌హాంపేట పోస్టు,
విజయవాడ-2 * ఒరుగంటివారివీధి, విజయనగరంసిటీ
* 132/1, మహాత్మాగాంధీ రోడ్, కలకత్తా

# మిస్ మరీచిక

(13-వ పేజీ తరువాయి)

లిల్లీపుట్ దేశస్థుణ్ణి చూచినట్టుగా నావైపొక నిర్లక్ష్య వీక్షణాన్ని విసిరి "ప్రతి చిన్న విషయానికీ యింతగా బెంబేలు పడిపోతూ, ఎక్కడికక్కడే ఒడుదుడుకుల్లో పోతే యింక నీ బ్రతుకేం కొనసాగుతుందిరా బాబూ! మనిషి అన్నతర్వాత దేనికైనా సిద్ధపడాలి. మోకాటి హెచ్చుతక్కువా చూడకుండా ఎలా వీలైతే అలా నడిచి వెళ్ళిపోవాలి." అంటూ భుజంపైన చేయివేసి నన్ను ముందుకు తోశాడు. వాడివెంట అప్రయత్నంగా నడవసాగాను.

రోడ్డుపైన బస్సులు వాడుగ్గా నిలిచేచోట మనుష్యులెవ్వరూ లేరు. ఆ పరిసర ప్రదేశం కూడా నిర్జనంగా వుంది. లేదంటే దూరంగా వేపచెట్టెక్కి ఓ కుర్రాడు మేకల కోసం కొమ్మలు నరుకుతున్నాడు. వాణ్ణి దాపుకు పిలిచి బస్సువెళ్ళిందీ, లేనిదీ వాకబు చేశాను.

"పదిగంటల బస్సు యిలా గెళ్ళిపోయి రెండు గడియలైంది బాబూ!" అన్నాడు కుర్రాడు

"దానిలోనుంచి ఎవరూ దిగలేదేమిటి?"

"ఎవురు దిగుతారు బాబయ్యా! అది యిక్కడెక్కడా ఆగకుండా యిమానం లా ఎళ్ళిపోతే!"

నేను మధుసూదనం ముఖాన్ని చూచాను. మధుసూదనం నా ముఖాన్ని చూచాడు. ఇద్దరమూ ఒకరి కొకరం డిటోగా తెల్లబోయాము.

"కాని తెల్లారిపూట యిక్కడో విచిత్రం జరిగింది బాబూ!" మళ్ళీ ప్రారంభించాడు కుర్రాడు.

"ఏం జరిగింది?" అన్నాను పరధ్యానంగా.

"ఉదయం ఎనిమిదిగంటలబస్సొచ్చి యిక్కడాగిందా బాబూ! దాన్లోంచి ఓ డాకరమ్మగారు దిగారు..."

"డాక్టరమ్మగారా! ఎలా వుంటుందిరా బాబూ, మనిషెలా వుంటుంది?" కంగారుగా ప్రశ్నించాను

"ఎర్రటి మనిషండీ! తెల్లటిచీర కట్టుకున్నారు కళ్ళకద్దాలున్నాయి. కాళ్ళకు జోళ్ళున్నాయి. చేతిలో ఓ చిన్న సంచీ వుంది."

"కొంప మునిగిందిరా మధూ! ఈ ఆనవాళ్ళన్నీ శోభాదేవిగారికి సరిపోతున్నాయి" అని "మరైతే ఆమె ఎలా వెళ్ళింది?" అని కుర్రాణ్ణి ప్రశ్నించాను.

"ఎక్కడికైనా వెళ్ళిపోయుంటే చిత్రమేముంది బాబూ! బస్సాగింది. ఆమె దిగారు.


**UTILITY**

HIGH CLASS MODERN STEEL FURNITURE

FOR HOSPITALS, HOMES, OFFICES, CLUBS, HOTELS

AGENTS


**B. SHANKERLAL & CO.** PRIVATE LTD.

SALES & SHOWROOM

ABID ROAD, HYDERABAD. (PHONE:4473)

**UTILITY METAL WORKS**

INDUSTRIAL ESTATE HYDERABAD (PHONE:34340)



ఇండియా అంతటా స్టాకిస్టులు కావలెను.



1959 మా స్వర్ణోత్సవ సంవత్సరము

నూతనోత్సాహమునకు
మరులుగొల్పు
పరిమళమునకు

**అశోకా రాయల్‌టాల్క్ పౌడర్ డీలక్స్**



నేంటి సినీతారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన అశోకా రాయల్ టాల్క్ పౌడరు, డీలక్సును ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొనుచున్నారు.

GP

విజయా కెమికల్స్, మద్రాసు-7.

# ★ పీస్ మరీచిక ★

అటూ యిటూ చూచారు పొద్దు చూచారు. చేతిగుడ్డతో ముఖం తుడుచుకున్నారు. కొంత సేపు యిక్కడే పచార్లు చేశారు. ఆ పైన చెట్టుక్రింద నీడలో నిల్చున్నారు. ఇలాగా డాక్టరమ్మగారు ఆపసోపాలు పడుతూనే వున్నారు, యింతలో కదిరినుంచీ ఈ వైపె వెళ్ళే బస్సొచ్చి యిక్కడ ఆగింది. దాన్లో ఎక్కి ఆమెగారొచ్చినదారి వెంబడే వెళ్ళిపోయారు."

"పాతోస్మి, పాతోస్మి" అనుకున్నాను సగం స్వగతంగా, సగం ప్రకాశంగా.

"నెవర్ మైండ్, నెవర్ మైండ్" అన్నాడు మధుసూదనం నిర్లిప్తంగా.

"అదేమిట్రా మధూ! ఊరుఊరంతా ఆమెకోసం ఎదురుచూస్తోంది. పైగా ఊళ్లు తిరిగి అయిన పాంప్లెట్లన్నీ పంచిపెట్టేశాయి. వాళ్ళకు నే నేమని చెప్పుకోను?"

"నువ్వు మరీ డెస్పరేట్ అయిపోతున్నావురా రాజూ! నేను నీకు ఒకేఒకమాట చెబుతున్నాను. కోడి లేనంతమాత్రాన తెల్లవారక పోదు. కానీ మనజాగ్రత్తలో మనం వుండడం మంచిది! ఏ పరిస్థితిలో గానీ, ఎవరితోగానీ నువ్వు శోభాదేవిగారు రాలేదని గానీ, రారని గానీ చెప్పకూడదు 'ఇదిగో పదినిమిషాల్లో రాగూ' అని 'అదిగో కారుశబ్దం కనిపించడం లేదూ?' అని కాలం దొర్లించేయాలి. అంతిగా అవసరమయితే చిట్టచివర ఓ క్షమాపణ చెప్పుకుంటే సరిపోతుంది."

## 4

మధుసూదనం సలహా అమల్లో పెట్టడం కన్నా నాకు గత్యంతరం తోచింది గాదు. మేము ఊళ్ళోకి తిరిగివచ్చేసరికి మా చుట్టూ ఓ జనసమూహం ప్రోగైంది. "శోభాదేవి గారు రాలేదా? ఎందుకు రాలేదు? ఎప్పుడొస్తారు? ఆమెకు స్వంతకారుందా? పోని టాక్సీలో రమ్మనలేక పోయారా?"—ఇలా ఒక్కుమ్మడిగా మాపైన ప్రశ్నలవర్షం కురిసింది. "వస్తారొస్తారు. మీరు కొంత ఓపిక పట్టాలి. రాత్రి ఎనిమిగంటలకెప్పుడో మీటింగైతే మధ్యాహ్నానికల్లా వచ్చి తిప్ప సముద్రంలో తీరుబాటుగా కూచోడానికి పట్టణంలో శోభాదేవిగారు చేస్తున్నది గోళ్ళు గిల్లుకునే ఉద్యోగం కాదు. ఎన్ని సభలు, ఎన్ని సమావేశాలు, ఎన్ని ఎంగేజిమెంట్లు! వాటినన్నింటినీ వదిలించుకోవాలి. బస్సో, కారో, టాక్సీయో ఏదో ఒక ప్రయాణ సౌకర్యం చూచుకుని బయల్దేరాలి గతుకుల రోడ్డుమీద ఇరవై మైళ్ళు రావాలి ఇంత నాటకం ప్రారంభమై తెరతీచేదాకా వేషం మీకెప్పుడైనా కనిపిస్తుందా? అలా కనిపించి వేషధారికూడా ప్రేక్షకుల్లో కలిసిపోతే ఇక నాటకంలో స్వారస్యమేముంది? అసలు గొప్పవాళ్ళ సంగతే అంత! వాళ్ళు ఎనిమిది గంటలకు మీటింగంటే ఇంటిదగ్గర సరిగ్గా ఏడూ యాభై అయిదుకు బయల్దేరుతారు. ఏడూ యాభైతొమ్మిదికి సభాస్థలికి చేరుకుంటారు ఎనిమిది కొడుతుండగా ఆసనం స్వీకరిస్తారు. ఆ మరునిమిషాన ప్రోగ్రాం ప్రారంభమైపోతుంది" అంటూ మధుసూదనం ఎన్నికలైపోయిన తర్వాత వాగ్దాన భంగాన్ని సమర్థించుకునే ప్రజాప్రతినిధికి మల్లే ఓ సుదీర్ఘమైన జవాబును అందుకు తగిన హావభావాలతో మేళవించి శ్రవణానందకరంగా ఉపన్యసించేశాడు

మధుసూదనం సంజాయిషీ కార్యకర్తలకు నిరుత్సాహం కలిగించకపోవడం అటుండగా వాళ్ళ ఉత్సాహం ద్విగుణీకృతమయినట్లు కూడా తోచింది! ఏండ్లుగా పూండ్లుగా ఇళ్ళల్లో ఎక్కడో ఎండ నెర్రుగకుండా పడివుండిన కుర్చీలు, బల్లలు, బెంచీలు పందిరి క్రిందికి చేరుకుంటున్నాయి. అప్పుడే బిగించిన మైక్ సెట్ లోనుంచి పాడడానికి నోరు గలిగిన ప్రతి స్థానిక గాయకుడు ముంగు పసెంతో అక్కడో చిన్నగలాటా తయారైంది తెరలు క్రిందికిదించి స్టేజిపైన 'ఆఖరు పద్దిక' ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి సూర్యాస్తమానం చేరువ కాను, కానూ ఎక్కువై పోతున్న ఈ సంరంభంలో ఉత్సాహం బొత్తిగా అడుగంటిపోయి, బాగా చప్పబడిపోయిన వాణ్ణి బహుశా నే నొక్కడినే నేమో! నాకక్కడ నిల్చోడానికి కూడా మనస్కరించడం లేదు. ముఖం చాటుచేసుకుని దూరంగా వెళ్ళిపోతే బాగుండు ననిపించింది అందుకు తగ్గట్టుగా కార్యదర్శి నాకో పని పురమాయించాడు. ఆర్కెస్ట్రావాళ్ళకూ, ఇంకా కొంతమంది అతిథులకు సత్రంలో భోజనపుటేర్పాట్లు జరుగుతున్నాయి నేనైతే ఆ ఏర్పాట్లపైన చక్కగా పర్యవేక్షణ జరుపగలననితోచింది కార్యదర్శిగారికి!

సత్రంలో పొయిమీదినుంచీ ఆఖరుపాత్ర దింపేసరికి గంట ఎడున్నరయింది. 'నాలుగైదు నాటికలు ప్రదర్శింపబడనున్నాయి గనుక ప్రోగ్రాం పూర్తయ్యేసరికి అర్ధరాత్రి దాటిపోతుంది. అంచేత భోజనాలు ఎనిమిదికి లోపుగానే పూర్తయిపోవలి' అని కార్యదర్శి కబురు పంపించాడు

ఆ కబురు తెచ్చినవాడి పేరు నాగేశం

"అది సరేగానీ నాగేశం, కార్యక్రమం సరిగ్గా ఎనిమిది గంటలకు ప్రారంభమైపోవచ్చు నంటావా?" అన్నాను.

"ఆటంకమేముంది? శోభాదేవి గారు గూడా వచ్చేశారుగా" అన్నాడు నాగేశం.

"ఏమి టేమిట! వచ్చేశారా! శోభాదేవి గారు! నిజంగా?"

"అదేమిటి రాజా! నువ్వే లోకంలో వున్నావు? ఇది భూలోకం అదే పనిగా నువ్వు వెళ్ళి పిలిచివస్తే ఆమెగారు రావడంలో ఆశ్చర్యమేముందయ్యా, రాకపోతే = ఆశ్చర్యపడాలి గానీ .."

అంతకుమించి నే నాశ్చర్యాన్ని ప్రకటించడానికి వీల్లేకపోయింది. కానీ ఇదంతా నాకు అయోమయంగా వుందనిమాత్రం ఒప్పుకోక తప్పదు. ఉదయం ఏడు గంటలప్పుడు బస్సుదిగి తనకు యథోచిత స్వాగతసత్కారాలు లభించలేదన్న కినుకతో తిరుగు బస్సులో నగరానికి దారితీసిన శోభాదేవి మళ్ళీ యిప్పుడెలా వచ్చింది? ఏ బస్సులో వచ్చింది? ఇంతకూ ఉదయం రోడ్డులో బస్సుదిగింది శోభాదేవిగారేనా? వేరొకరా?

సంశయాలతో నేనిలా కొట్టుమిట్టాడుతుండగానే మరొక వార్తాహరి పరుగెత్తుకువచ్చి "ఇంకా భోజనాలు వడ్డించలేదా? సరే సరే, యిలాగైతే ప్రోగ్రాం ప్రారంభమైనట్లే" అంటూ వేగిరించాడు.

నేను అటూ యిటూ చూచాను. వాడినీ వీడినీ పిలిచాను కానీ ఎవడికి వాడు ఎగుటివాడికి పనులు పురమాయించడం తప్పితే స్వయంగా పూచిక పుల్లంత పనిచేయడానికైనా తీరికలేక అల్లిబిల్లి తిరుగుతూ వుండడంవల్ల చివరకు నేనే విస్తళ్ళువేసి, పేరుపేరునా పిలిచి అతిథుల్ని బంతిలో కూచోబెట్టవలసి వచ్చింది.

ఇక్కడ భోజనాలు వడ్డించాం. అక్కడ ప్రార్థన ప్రారంభమైంది

ప్రార్థనానంతరం గ్రామ ప్రముఖులు, నేటి సభకు అధ్యక్షులు, సమితికి విరాళం యివ్వనున్నట్లు ఈ సభలో వాగ్దానం చేయనున్నవారు, అయిన పాపన్నగారి ఉపన్యాసం ప్రారంభమైంది

పాపన్నగారికి ఉపన్యాసానుభవం తక్కువ. ఉబలాటం ఎక్కువ. కాంగ్రెసది జన్మస్థానాన్నైనా కనిపెట్టినవారున్నారు

---

ఆమె: "నేను నిన్ను పెళ్లాడలేను. ఎంచేతంటే నిన్ను ప్రేమించలేను గనుక చెల్లిగా ఉంటాను ఇకనుంచీ."

అతడు: "ఉన్న చెల్లెళ్లకు పెళ్లిళ్లు కాక చస్తుంటే ఇదేమిటి"

నుండి వెలువడే వాక్యాలు ఆగవు, అలాగని ఒకే మూసాన ముందుకు సాగవు. చెప్పదలచుకున్న విషయం స్ఫురించేలా మాటల్ని ఒత్తి మారిపోతూ వుండడం ఆయన ఉపన్యాసంలోని ప్రత్యేకత.

తొలిపలుకుల్ని సంగ్రహంగా ముగించి, శోభాదేవిగారు మాట్లాడగలరని తరువాతి కార్యక్రమాన్ని ప్రకటించి అక్కడ పాపన్నగారు కూర్చునేసరికి ఇక్కడ భోక్తలు పాయసందాకా వచ్చారు.

రెండు క్షణాలవరకూ నిశ్శబ్దం. ఆ తరువాత శబ్దవిస్తరణ యంత్రంలో ఓ మృదుమధురమైన కంఠస్వరం వినిపించింది.

“అధ్యక్షా! సోదరులారా! సోదరీమణులారా! ఈ రోజు రాత్రి మిమ్మల్ని ఇంత మందిని ఇక్కడ కలుసుకో గలిగినందుకు సంతోషంగా వుంది. నాకీ అవకాశాన్ని కలిగించిన సేవాసమితి నిర్వాహక వర్గంవారికి నేను కృతజ్ఞురాలిని! వారం రోజులకు మునుపు మీలో ఒకరైన రాజశేఖరంగారు నన్ను కలుసుకుని సేవాసమితి ఆశయాలను వివరించి చెప్పారు. ఆయన చెప్పకమునుపే నాకు ‘సేవ’ను గురించి కొద్దిగా తెలుసు. మానవసేవే మాధవసేవ అన్నారు పెద్దలు. ‘నిద్రించి యీ లోకమంతా సౌందర్యమయమనుకున్నాను మేల్కొంచి ఈ బ్రతుకంతా సేవామయమని తెలుసుకున్నా..” అని ఆంగ్లంలో ఓ సామెతవుంది’’

ఉపన్యాసాన్ని శ్రద్ధగా వింటున్నానేమో, ఒక విస్తరిలో మజ్జిగకు బదులుగా మంచినీళ్ళు వడ్డించాను. ‘ఉప్పు, ఉప్పు’ అని ఎవరో కేక వేయడం విని, ఆపరధ్యానములో మరో విస్తరిలోని పాయసంలో చేరెడు ఉప్పు దిమ్మరించేశాను. అంతటితో అక్కడున్నవాళ్ళందరూ ఒక్కుమ్మడిగా “బాబూ, మా భోజనాలు పూర్తికావస్తున్నాయి ఇక నువ్వు సెలవుతీసుకోవచ్చు” అని నన్ను అక్కడినుంచి సాగనంపేశారు.

జనంతో కిటకిటలాడిపోతున్న సభాస్థలంలో త్రోవచేసుకుని ముందుకు వెళ్తున్నాను. రంగుకాగితాల తోరణాల వెనుక ఉపన్యాసకురాలి ముఖం స్పష్టంగా కనిపించడం లేదు. వేదిక దగ్గరకు వెళ్ళి మిరుమిట్లు గొలుపుతున్న విద్యుద్దీపాల కాంతిలో పైకి చూచాను. ఆ చూచినక్షణంలో నేను నిట్టనిలువునా కొయ్యబారిపోయాను. నా కళ్ళు గనుక నన్ను మోసగించక పోయినట్లయితే ఆవిడ శోభాదేవి కాదు. శోభాదేవి యింత బక్కపలచగా వుండదు. మరైతే ఆవిడెవరని నేను పెద్దగా వితర్కించుకోవలసిన అవసరంకూడా లేకపోయింది! ఆవిడ మరీచిక! మా మధుసూదనం ప్రేయసి!!

మధుసూదనం కోసం చుట్టుపక్కలా కలయ పరికించాను. వేదిక వెనుకవైపుకు

అప్పుడు నాబుర్రలో ఓ అనుమానం మెరుపులా మెరిసింది.

నాలుగంగల్లో చరచరా వేదిక చెంతకు వెళ్ళాను. ఈసారి ఉపన్యాసకురాలి ముఖాన్ని బాగా పరకాయించి చూచాను. కొద్ది క్షణాలక్రితం ఏదైతే నా ఊహలో అనుమానంలా భాసించిందో అది కేవలం అనుమానం కాదు అక్షరాలా నిజం!

మాయ అన్న తెర తొలగిపోయిన తర్వాత సత్యమూ నిత్యమూ అయిన పరతత్వాన్ని సందర్శించిన యోగీశ్వరుడిలా నేనక్కడే పదిపదిహేను నిమిషాలవరకూ స్తంభీకృతుడినై నిలిచిపోయాను.

## 5

నాటికలు జయప్రదంగా ముగిశాయి. నాటికల్లో మధుసూదనం ఏకపాత్రాభినయం దిగ్విజయంగా రాణించింది. ప్రపంచమే ఒక నాటకరంగం అన్న పరమసత్యాన్ని ఒంటబట్టించుకున్న కొద్దిమందిలో మా మధుసూదనం ఒకడు. మానవుడు దేనికైనా సిద్ధపడి ఉండాలన్నది వాడు జీవిత సౌధాగ్రాన చెరగని అక్షరాలతో లిఖించుకున్నమాట. వేదిక పైనుంచి గ్రీన్ రూములోకి రాగానే నేను వాణ్ణి బారెడుపొడుగు పుష్పహారంతో మళ్ళీ ఒకసారి అలంకరించాను. అంతటితో నేను ఊరుకోవలసింది. కానీ హర్షాతిరేకంలో ఔచిత్యాన్ని విస్మరించి “శోభాదేవిగారూ! పదిమందిలో కించపడిపోవలసిన నన్ను ఈ విధంగా ఆదుకోగలరని నేననుకోలేదు. మీరు నా పరువును నిలబెట్టారు. ఇందుకు నేను మీకెలా కృతజ్ఞత చెప్పుకోవాలో తోచడం లేదు” అంటూ చేతులుచాచి గాఢపరిష్వంగంలోకి తీసుకున్నాను.

“ఎక్కడ ఫోటోగ్రాఫర్! పిలవండి, పిలవండి ఫోటోగ్రాఫర్‌ను పిలవండి. ఆలసించిన ఆశాభంగం. మంచిసమయం. మించిన దొరకదు” అంది శోభాదేవి పాత్రధారిణి మిస్ మరీచిక, ఉరఫ్ మధుసూదనం! ★





అతి త్వరగా

‘స్టార్ట్’

అగుటకు

ఎల్లప్పుడూ సిద్ధం

మీరు “సెల్ఫ్ స్టార్టర్”ను యెన్నిమార్లు ఉపయోగించినా కూడా, మీరు వాడే సిల్వర్ ఎక్సైడ్ యెల్లప్పుడు బరువు లాగుతుంది. మీ సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీ యొక్క ఎక్కువకాలం ఉపయోగించేట్లుగా అధికకాలము మనగల ప్రత్యేక మైక్రోపోరస్ ప్లాస్టిక్ పోర్విక్ సెపరేటర్లు, త్వరగా అరగని సిబి 95 అలాయ్ ప్లేట్లు కలిపి తయారైంది

ఇంకా విశేషమేమంటే—

కొరుకుటకు వీలుగాని, ఆఘాతాల తట్టుకోగల బలమైన రబ్బరు కంటెయినరుగలదు.

అడిగి తీసికోండి

సిల్వర్

ఎక్సైడ్

IS 395

మిగతవి ఆగినా ఇది సాగిపోతూంటుంది.

క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టర్న్) ప్రైవేట్ లిమిటెడ్ EBSC 35.

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములకు ప్రధాన ఏజంటు.